తెలుగు దినపత్రిక
# కబురు
KABURU TELUGU DAILY
RNI APTEL/1999/00110
సంపుటి : 23 సంచిక : 23 | మంగళవారం జనవరి 7 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

అప్పుడు అమ్మే గుర్తొచ్చింది..

**చిరంజీవి ప్రశంస నాకు పెద్ద అవార్డు**

8 లో..

ఇదండీ..కబురు..





# ఆరాంఘర్- జూపార్క్ ఫ్లై ఓవర్‌కు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు

**కబురు,హైదరాబాద్ జనవరి 6:**
ఆరాంఘర్- జూపార్కు పైవంతెనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్‌కు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టారు. నగరం నుంచి బెంగళూరు హైవేకు ఉన్న ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు జూపార్కు నుంచి ఆరాంఘర్ వరకు 4.08 కిలోమీటర్ల పొడవునా దాదాపు రూ.800 కోట్లతో ఈ పైవంతెనను బల్దియా నిర్మించింది. గతేడాది డిసెంబరులో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసినా కొన్ని కారణాల వల్ల నిలిచిపోయింది. దీంతో కొన్ని రోజుల క్రితం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఫ్లైఓవర్ ప్రారంభానికి ముందుకొచ్చింది.

**మనకు మనమే పోటీ అని నిరూపించుకున్నాం: రేవంత్‌రెడ్డి**

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ హయాంలో 11.5 కి.మీ మేర అతిపెద్ద పైవంతెన ( పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్) నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. తాజాగా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లోనే రెండో అతిపెద్ద పై వంతెనను నిర్మించుకొని, మనకు మనమే పోటీ అని నిరూపించుకున్నామని చెప్పారు. " అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. హైదరాబాద్ నగర అభివృద్ధే.. తెలంగాణ అభివృద్ధి. రోడ్ల విస్తరణ, మెట్రో నిర్మాణం, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాల్సి ఉంది. నగర అభివృద్ధిలో భాగంగా మెట్రో విస్తరించాల్సిన అవసరం ఉంది. మూసీ నది పునరుజ్జీవనం జరగాల్సి ఉంది. ఆక్రమణల వల్ల హైదరాబాద్ సుందరీకరణ దెబ్బతింటోంది.

మిగతాద్ది 2 లో



# ప్రయాణికులకు గుడ్ న్యూస్..

## సంక్రాంతికి ముందే రోడ్డెక్కిన ఎలక్ట్రిక్ బస్సులు..

**కబురు,హైదరాబాద్ జనవరి 6:**
తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది.. మరికొన్ని ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కాయి.. తాజాగా 50 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. హనుమకొండ హయగ్రీవ గ్రౌండ్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ జెండా ఊపి ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులను ప్రారంభించారు. అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు బస్సులో కొంత దూరం ప్రయాణించారు. ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు మంత్రులు తెలిపారు. వరంగల్ ప్రాంతానికి మొత్తం 112ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు జరగగా.. మొదటి దశగా ఈరోజు 50 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించినట్లు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ తెలిపారు. సంక్రాంతి లోపు మరో 25 బస్సులు రొడ్డెక్కనున్నాయి.. అనంతరం మిగిలిన బస్సులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు.
అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.. మహిళలు 4350 కోట్ల రూపాయల విలువైన ప్రయాణం ఉచితంగా చేశారన్నారు. ఆక్యుపెన్సీ గతంలో కంటే రెట్టింపు అయిందని.. ఆర్టీసీ ఉద్యోగుల వల్లే ఇది సాధ్యం అవుతుందన్నారు.. తెలంగాణ కోసం కొట్లడిన ఆర్టీసీ ఉద్యోగులు.. నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టామని.. 3 వేల ఉద్యోగాలకు నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. వెయ్యి బస్సులు ఎలక్ట్రిక్ రాష్ట్రంలో ప్రారంభించుకున్నామని.. ఇప్పటికే హైదరాబాద్ , కరీంనగర్ , నిజామాబాద్ లో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకున్నట్లు తెలిపారు.



# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

**కబురు,హైదరాబాద్ జనవరి 6:**
ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గచ్చిబౌలి ఓరియన్ విల్లాకు వెళ్లిన ఏసీబీ అధికారులు.. ఈ మేరకు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు.ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. విచారణ నిమిత్తం ఇవాళ ఉదయం కేటీఆర్.. ఏసీబీ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. అక్కడ తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనతో పాటు న్యాయవాది వస్తే నష్టమేంటని ప్రశ్నించారు. దీంతో రోడ్డుపైనే తన స్పందనను రాతపూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. హైకోర్టు తీర్పు తర్వాత చట్టప్రకారం ముందుకెళ్లాలని అందులో పేర్కొన్నారు. విచారణకు హాజరుకాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులిచ్చారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి


## డీపీవోలతో సమీక్షలో మంత్రి సీతక్క



**కబురు,హైదరాబాద్ జనవరి 6:**
వచ్చే వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించబోమన్నారు. కొన్ని జిల్లాల్లో అనుకున్నంత మేర పనులు ముందుకు సాగడం లేదని.. పొరపాట్లను సరిదిద్దుకుని పనుల్లో వేగం పెంచాలన్నారు. హైదరాబాద్‌లోని గ్రామీణ మంచినీటి సరఫరా కేంద్ర కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారు(డీపీవో)లతో మంత్రి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఆ శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, సంచాలకురాలు సృజన, అన్ని జిల్లాల డీపీవోలు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో ఎగవేతలు, కోతలు

## – హరీశ్‌రావు



**కబురు,సిద్దిపేట జనవరి 6:**
కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఎగవేతలు, కోతలు తప్ప పాలనపై పట్టు సాధించలేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నంగునూరు మండల భారాస యువజన విభాగం నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువత తీసుకోవాలన్నారు. రైతు భరోసాకు కొత్త నిబంధనలు పెట్టారని, రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయని ఆరోపించారు. పదేళ్లుగా పరుగులు పెట్టిన సిద్దిపేట అభివృద్ధి ఏడాదిగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రంగనాయకసాగర్, శిల్పారామం తదితర పర్యాటక అభివృద్ధి పనులను అర్ధాంతరంగా నిలిపేశారని విమర్శించారు.



# ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తాం

**కబురు,హైదరాబాద్ జనవరి 6:**
**- మంత్రి శ్రీధర్ బాబు**
హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. నెహ్రూ జూలాజికల్ జూ పార్క్-ఆరాంఘర్- మధ్య నిర్మించిన హైదరాబాద్ లో రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్ ను 2025, జనవరి 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఓపెనింగ్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి ఫ్లై ఓవర్ పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# సంపాదకీయం

## జీవితపు తాళంచెవి



"ఉదయం నాలుగు కాళ్లతో, మధ్యాహ్నం రెండు కాళ్లతో, సాయంత్రం మూడు కాళ్లతో నడిచేది ఏమిటి" క్రీస్తు పూర్వ కాలపు గ్రీకు విషాదాంత నాటక రచయిత సోఫోక్లిస్ రాసిన 'ఈడిపస్ రెక్స్' నాటకంలో 'స్ఫింక్స్' అడిగే ఈ చిక్కుప్రశ్న పాశ్చాత్య సాహిత్యంలో శ్రేష్ఠమైనది. థీబ్స్ నగరంలోకి ప్రవేశించాలంటే– మనిషి ముఖం, సింహం శరీరం, గద్ద రెక్కలుండే స్ఫింక్స్ ప్రశ్నలకు సమాధానం చెప్పే తీరాలి. లేదంటే మరణం తప్పదు. చివరకు రాజు ఈడిపస్ వాటికి జవాబు చెప్పి, ఆ విచిత్ర జీవి పీడను వదిలిస్తాడు. పాకే బాలుడిగా నాలుగు కాళ్లతో, నిటారుగా నిలబడే యువకుడిగా రెండు కాళ్లతో, వృద్ధుడిగా కర్ర ఊతంగా మూడు కాళ్లతో నడిచే 'మనిషి' దీనికి సమాధానం. ఇందులోదే మరో ప్రశ్న. ఇద్దరు అక్కాచెల్లెళ్లు. అక్క చెల్లికి జన్మనిస్తే, తిరిగి చెల్లి అక్కకు జన్మనిస్తుంది. ఏమిటి ఇందులోని మర్మం? ఆ అక్కాచెల్లెళ్లు రాత్రీ పగలూ అని తెలిస్తే, ఆ రోజు ఎంత బాగుంటుంది! ఇలాంటి చిక్కు ప్రశ్నలు సాహిత్యంలో లెక్కకు మిక్కిలిగా కనబడతాయి. కూట ప్రశ్న, పొడుపు కథ, ప్రహేళికగా అర్థం ఉన్న 'రిడిల్స్' ఆబాలగోపాలాన్నీ అలరిస్తాయి. 'పొడుపు కథల' రూపంలో చెప్పినప్పుడు పిల్లలు వాటికోసం చెవులు అప్పగిస్తారుబీ పెద్దలకు జ్ఞానచక్షువులు తెరుచుకుంటాయి. ఏ స్థాయిలో వారికి ఆ స్థాయి కఠినత్వం, విస్తృతి వీటిల్లో కలగలిసి ఉంటాయి. అందుకే ఇవి సాహిత్యంలో ఒక మనోహరమైన అంశంగా ప్రత్యేకంగా కనబడతాయి. జీవితంలోని సంక్లిష్టతలను తేలిగ్గా విడమరిచి చెప్పడానికి పనికొస్తాయి.నాలుగు వేల ఏళ్ల క్రితం నుంచే జనం తమ మేధాశక్తిని, విశ్లేషణా సామర్థ్యాలను చిక్కుప్రశ్నలతో సాన పట్టుకున్నారు. ప్రపంచానికి తెలిసిన తొట్టతొలి చిక్కుప్రశ్నల్లో ఒకటి ఒకప్పటి సుమేరియన్ (ఇప్పటి ఇరాక్ ప్రాంతం) నాగరికతా సాహిత్యంలో కనిపిస్తుంది. 'అక్కడొక ఇల్లుంది. అందులోకి ఒకరు గుడ్డివాడిగా ప్రవేశించి, చూపుతో బయటికి వస్తారు. ఏమిటది?' ప్రపంచానికి రాత రూప పలకలను పరిచయం చేసిన సుమేరియన్ నాగరికత మనిషి విజ్ఞానానికి అమితమైన ప్రాధాన్యతను ఇచ్చింది. అందుకే పై ప్రశ్నకు 'బడి' సమాధానం కావడంలో ఆశ్చర్యం లేదు. అజ్ఞానం అనేది అంధత్వమే కదా! చదువుతో వచ్చే జ్ఞానం మనిషికి ఒక కొత్త చూపునిస్తుంది కదా! "పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టు పైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానంకేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, 'రాజా, శ్రమ తెలియకుండా ఉండటానికి" అంటూ ప్రారంభించి ఒక కథ చెప్పడమూ, ఆ కథ చివర పలు ప్రశ్నలు సంధించడమూ, ఆ కథలోని ప్రశ్నలకు 'సమాధానం తెలిసి కూడా చెప్పలేకపోయావో నీ తల వేయి ముక్కలుగా పగిలిపోతుంది' అని షరతు విధించడమూ, విక్రమార్కుడు జవాబు చెప్పి 'మౌనభంగం కాగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్క'డమూ తెలుగు బాల కథా సాహిత్యంలో ఒక అరుదైన ధారావాహిక వేడుక. మూలంలోని భట్టి విక్రమార్క కథల్లో బేతాళుడు అడిగిన 23 ప్రహేళిక ప్రశ్నల నమూనాలోనే 'చందమామ' పత్రిక ఎన్నో ప్రశ్నలను సంధించింది. అయితే, అసలు మూలంలో విక్రమార్కుడంతటివాడు కూడా జవాబు ఇవ్వలేని ప్రశ్న ఏమిటి? ఇరువురికీ భార్యలు లేని ఓ తండ్రి కొడుకులు తోవలో పాదముద్రలను చూసి, పెద్ద పాదాలావిడను తండ్రీ, చిన్న పాదాలావిడను కొడుకూ పెళ్లాడాలనుకుంటారు. తీరా పెద్ద పాదాలావిడ కూతురుగానూ, చిన్న పాదాలావిడ తల్లిగానూ తేలుతుంది. అయినా ఇచ్చుకున్న మాట ప్రకారమే వాళ్లు పెళ్లి చేసుకుంటారు. అప్పుడు ఆ ఇద్దరికీ చెరొక కొడుకు పుడితే, వాళ్ల వరుసకు ఏమవుతారు? బేతాళుడు అడిగిన ఈ ప్రశ్నకు సమాధానం లేక, విక్రమార్కుడు సహేతుక మౌనం వహించడంతో బేతాళుడు ఆయన వశమవుతాడు. కాలగమనంలో సడలనున్న నైతిక నియమావళికి ఈ ప్రశ్నొక ముందుచూపు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి 'వడ్లగింజలు' కథలోని ఇతివృత్తం ఒక ప్రశ్న కాకపోయినా చిక్కుతో ముడిపడినదే. "చదరంగానికి అరవై నాలుగు గదులు. మొదటి గదిలో వొక వడ్లగింజ వుంపించండి. తరవాత రెండో గదిలో రెండు, మూడో గదిలో నాలుగు, నాలుగో గదిలో యెనిమిది%-% యిలాగా వెళ్లినకొద్దీ రెట్టింపు చేయిస్తూ నాకు వడ్లగింజలు దయచేయించండి మహాప్రభూ" అంటూ తాను చదరంగంలో గెలిస్తే ఏమివ్వాలో తన ప్రత్యర్థి అయిన 'శ్రీ వత్సవాయి చతుర్భుజ తిమ్మజగపతి మహారాజులు' గారికి తంగిరాల శంకరప్ప సవినయంగా విన్నవించుకుంటాడు. తీరా ఆటలో మహారాజును కట్టడి చేశాక, "మహాప్రభూ! వారి కోరిక తీర్చాలంటే పెద్దాపురం రాజ్యంలోనే కాదు, త్రిలింగ దేశం అంతటా వరాసగా నూరు సంవత్సరాలు పండిన ధాన్యం అయినా చాలదు" అని తేలినప్పుడు అందరూ నోరెళ్లబెట్టవలసి వస్తుంది. సాహిత్యంలో ఇలాంటి చిక్కుప్రశ్నలు మాటల ఎత్తుగడలను, భాషాపటిమను చాటుతాయి. పాత్ర లక్షణాలను బహిర్గతం చేయడానికీ, వాటి తెలివితేటలను తెలియజెప్పడానికీ, కథను ముందుకు నడపడానికీ కూడా రచయితలు వాటిని ఉపయోగించుకున్నారు. ఈ చిక్కుప్రశ్నలు తరచుగా జ్ఞానం, అవగాహన కోసం మానవుడు చేసే అన్వేషణను సూచిస్తాయి. జీవితం అనేది ఒక తాళం అయితే, దాన్ని తెరిచే తాళంచెవి ఒక కూటప్రశ్న. అదే సమయంలో అది ఒక మనోవ్యాయామం, ఒక భాషావినోదం, ఒక తాత్విక పరిమళం, ఒక జీవిత రహస్యం కూడా!

## ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం.. మూడు తరాలకు చెందిన మహిళలు ఒకేచోట చేరి సందడి..



ఫ్రెండ్స్ గెట్ టుగెదర్ , ఓల్డ్ స్టూడెంట్స్ కలవడం వంటి అనేక సమ్మేళనాలకు భిన్నంగా ఒక గ్రామానికి చెందిన ఆడబిడ్డలు ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం మీరు విన్నారా..? ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం ఎక్కడో తెలుసుకోవాలంటే ఈ స్టోరీని చదవాల్సిందే.యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం రాజన్నగూడెం గ్రామానికి చెందిన ఆడపడుచులు పెళ్లి చేసుకొని వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఈ గ్రామానికి చెందిన ఆడబిడ్డలు అందరికీ భిన్నంగా ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. వివాహాలు జరిగి వివిధ ప్రాంతాల్లోని అత్తవారిళ్లకు వెళ్లిన మూడు తరాల చెందిన ఆడబిడ్డలు ఒకచోట చేరి ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఊరితో తమకు అనుబంధాన్ని, వివాహానికి ముందు ఉన్న తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ వివరాలు చెప్పుకున్నారు.ఈ సందర్భంగా చెంచా గోలి, సూది దారం, బెలూన్ బ్లాస్టింగ్, డంశార్డ్స్, అంత్యాక్షరి, మ్యూజికల్ చైర్, దాండియా తదితర ఆటలు ఆడారు. పాటలు పాడారు. ఎన్నో ఏళ్ల తర్వాత తొలిసారి కలుసుకున్న వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపి వీడ్కోలు తీసుకుని తమ సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి రాజన్న గూడెం గ్రామానికి చెందిన 56 మంది ఆడపడుచులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఇలాంటి ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఈ ప్రాంతంలో ఇదే తొలిసారి.

## ప్రయాణికులకు గుడ్ న్యూస్..

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ స్వతహాగా మరో 1000 బస్సులు కొనుగోలు చేస్తుందని..గత ప్రభుత్వం ఆర్టీసీ ని నిర్వీర్యం చేసిందని.. మూసేసే పరిస్థితి కి తీసుకొచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వంలో అనేక సంస్కరణలు చేస్తూ కార్యక్రమాలు చేపట్టామన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే ఆరోగ్య శ్రీ 5-10 లక్షలు మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, 2 లక్షల రైతు రుణమాఫీ, 40 శాతం డైట్ చార్జీలు పెంచామని.. సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామని మంత్రులు తెలిపారు.

5 వేల కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కడుతున్నామని.. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా 12 వేలు ఇస్తుందని పేర్కొన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని.. గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని మంత్రులు పేర్కొన్నారు. హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరంగా వరంగల్ ను తీర్చిదిద్దుతామని.. ఇప్పటికే ప్రణాళికలు చేసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాగరాజు , ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి , ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఆరాంఘర్- జూపార్క్ ఫ్లై ఓవర్‌కు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్, ఎంఐఎం కలిసి పని చేస్తోంది. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయి. " అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఐఎం నేతలు, మంత్రి శ్రీధర్‌బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.హైదరాబాద్‌లో రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో వాహనదారులు తీవ్రఇబ్బంది పడటమే కాకుండా కోట్లాది రూపాయల ఇంధనం, విలువైన సమయం వృథా అవుతోంది. నగరంలోని ముఖ్యప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు జీహెచ్ఎంసీ వ్యూహాత్మకరహదారుల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా పైవంతెనలు, ఆర్వోబీలను నిర్మిస్తూ ట్రాఫిక్ ఇక్కట్లను దూరంచేస్తోంది. ఎస్ఆర్‌డీపీలోలో భాగంగా సుమారు రూ.800 కోట్లతో చేపట్టిన జూపార్క్–ఆరాంఘర్ పైవంతెన పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత నగరంలో రెండో అతిపెద్ద వంతెన.

## వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

మొదటిపేజీ తరువాయి

గ్రామాల్లో నిధుల వినియోగం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పనుల పురోగతి, ఆయా జిల్లాల్లోని పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "పంచాయతీరాజ్‌శాఖను సొంత కుటుంబంగా భావించి అధికారులు పనిచేయాలి. కార్యదర్శులు మొదలుకుని డీపీవోల వరకు అంతా సమయపాలన పాటించి, పనితీరును మెరుగుపరుచుకోవాలి. క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దాలి. జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను బట్టి ప్రణాళికలను రూపొందించుకొని ఆచరణలో పెట్టాలి. గ్రామీణ ప్రజలకు గౌరవప్రదమైన జీవనం, గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలి. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలకు రక్షిత మంచినీరు సరఫరా చేయాలి. పాఠశాలల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో కృషి చేయాలి" అని మంత్రి సూచించారు. లోకేశ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలో వచ్చే అవకాశం ఉన్నందున అధికారులంతా సిద్ధంగా ఉండాలన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో దారుణం

### సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య

**సంగారెడ్డి, జనవరి 6 :**

సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సందీప్, కీర్తి అనే దంపతులు కుటుంబ కలహాలతో విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

**హైదరాబాద్, జనవరి 6**

ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. ఎలక్ట్రికల్ వెహికల్ తయారీకి అనుమతి ఇవ్వాలి. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను. మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. రీజనల్ రైలు కూడా అవసరం ఉంది. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సాకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుంది. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. 1 ట్రిలియన్ ఎకానమీ కాంట్రిబ్యూట్ చేసేందుకు మాకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జనవరి 7 నుంచి సికింద్రాబాద్–సిర్పూర్ కాగజ్‌నగర్– సికింద్రాబాద్ (12757–12758), గుంటూరు– సికింద్రాబాద్– గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201–17202), సికింద్రాబాద్– సిర్పూర్ కాగజ్‌నగర్– సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233–17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603–12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్– సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589–12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

## బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 6:**

గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా–ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే





**కబురు న్యూస్ జుక్కల్,జనవరి 6**
బిచ్కుంద మండలంలోని శాంతాపూర్ గ్రామానికి చెందిన అంజయ్య, మన్సూర్లకు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ నర్సాబోయి, లక్ష్మణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోను రికవరీ చేసి బాధితునికి అందజేసిన పట్టణ సీఐ



**కబురు న్యూస్, బాన్సువాడ, జనవరి 6**

బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామానికి చెందిన గంగారాం ఇటీవల సెల్ ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా %జజు×=% పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితునికి పట్టణ సీఐ మండల అశోక్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ పోర్టల్ సహాయంతో ఇప్పటివరకు బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలోనే దాదాపు 450 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపినందుకు గాను ఆపరేటర్ పి.రాజేష్ ను పట్టణ సీఐ అభినందించారు.

# రైతు భరోసాపై నిరసనల జోరు పెంచిన బిఆర్ఎస్ శ్రేణులు



**కబురు న్యూస్,వర్ని జనవరి 6**
వర్ని మండలంలోని జలాల్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బిఆర్ఎస్ కార్యకర్తలు రైతు భరోసా ప్రభుత్వం ఎగ కొట్టినందుకు నిరసనగా పోస్టర్లు వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను రైతు భరోసా పేరుతో మోసం చేసిందన్నారు. ఎకరాకు 15000 ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం 12000 ఇస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి తేజ, ఇసాక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు బీమా చెక్కును అందించిన బీఆర్ఎస్ నాయకురాలు ఆయేషా...

**కబురు న్యూస్,బోధన్ జనవరి 06..**



రోడ్డు ప్రమాదంలో మరణించిన బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కట్ట గంగాధర్ కుటుంబీకులకు బీఆర్ఎస్ నాయకురాలు అయేషా ఫాతిమా ప్రమాద భీమా చెక్కును అందించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కట్ట గంగాధర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో మృతుని భార్య కట్ట పద్మకు సోమవారం బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమెర్ సతీమణి ఆయేషా ఫాతిమా అమెర్ చేతుల మీదుగా పట్టణంలోని వారి నివాసంలో రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అయేషా ఫాతిమా మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, నాయకులు తోట శ్రీనివాస్, గణేష్ పటేల్, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి...



**కబురు న్యూస్,బోధన్ జనవరి 06..**
ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ పేర్కొన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్, వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు చేపడుతామని హెచ్చరించారు. అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మా ఉపాధ్యాయులు మాకు కావాలి...



**కబురు న్యూస్,బోధన్ జనవరి 06..**
మా ఉపాధ్యాయులు మాకు కావాలని కేజీబీవీ విద్యార్థినిలు ధర్నా చేపట్టారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కార్యక్రమంలో భాగంగా బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో గల కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో ఇతర ఉపాధ్యాయులను మండల విద్యాధికారి సర్దుబాటు చేసిన, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నామని సోమవారం తరగతులు మానేసి పాఠశాలలో ధర్నా చేపట్టారు. తమ ఉపాధ్యాయులు తమకు కావాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. మండల విద్యాధికారి నాగయ్య విద్యార్థులను సముదాయించి ధర్నాను విరమింపజేశారు.

# డ్వాక్రా గ్రూప్ సభ్యులను ఘనంగా సత్కరించిన సభ్యులు



**కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 6**
బాన్సువాడ మండలంలోని రాంపూర్ గ్రామంలో డ్వాక్రా గ్రూప్ కు చెందిన మహిళలు 30 సంవత్సరాలుగా డ్వాక్రా గ్రూపు సభ్యులుగా ఉండి సేవలందించి డ్వాక్రా గ్రూపు నుండి విరమిస్తున్నందుకు సభ్యులు రుక్మవ్వ, మొగులవ్వ, సుశీలను గ్రూప్ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు, సిఏ మంజూర్, తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద బస్ స్టాండ్ ను సందర్శించిన డిప్యూటీ ఆర్ఎం

**కబురు న్యూస్ బిచ్కుంద జనవరి 6**



బిచ్కుంద మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ను సోమవారం డిప్యూటీ ఆర్ఎం సరస్వతి, డిపో మేనేజర్ ల సరితా దేవితో కలిసి బస్టాండ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఆర్ఎం మాట్లాడుతూ బస్టాండ్ ప్రహరీ కూడా నిర్మాణం త్వరలోనే చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సరితా దేవి, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై భర్త కత్తితో దాడి

**కబురు న్యూస్,నిజామాబాద్ జనవరి 06 :**
కుటుంబ తగాదాల నేపథ్యంలో భర్త భార్యపై దాడి చేసిన ఘటన మల్కాపూర్(జే) లో చోటు చేసుకుంది.మోపాల్ మండలం తాడెం గ్రామానికి చెందిన గణేశ్ కు మల్కాపూర్ కు చెందిన మౌనికతో వివాహమైంది.మౌనిక నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో స్వీపర్ గా పని చేస్తోంది.భర్తతో కలిసి మౌనిక ఆదివారం తన పుట్టింటికి వెళ్లింది.అక్కడ గొడవ జరగడంతో గణేశ్ కత్తితో మౌనికపై దాడి చేసి పొడిచాడు. మౌనిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో ఆరిఫ్ తెలిపారు.మౌనిక ప్రస్తుతం నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**కవరు న్యూస్,నిజామాబాద్,జనవరి 05 :**
జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి,సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,వివి.ప్యాట్లు,ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు.ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్,అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణికి 122 ఫిర్యాదులు



**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,జనవరి 05 :**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్,డీఆర్డీఓ సాయాగౌడ్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,మెప్మా పీ.ఢీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్,బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓపెన్ బాస్కెట్బాల్ టోర్నీలో జిల్లాకు ద్వితీయ స్థానం

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,జనవరి 06 :**

జిల్లాస్థాయి ఓపెన్ బాస్కెట్బాల్ టోర్నీలో జిల్లా కు చెందిన స్ఫూర్తి బాస్కెట్ బాల్ అకాడమీ అండర్ 12 జట్టు ద్వితీయ స్థానం అండర్ 14 జట్టు తృతీయ స్థానాలు సాధించాయని స్ఫూర్తి బాస్కెట్బాల్ అకాడమీ కోచ్ లు కె వి కిరణ్ కుమార్, కిరణ్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా స్ఫూర్తి అకాడమీ క్రీడాకారులు తల్లిదండ్రులు రాష్ట్ర జిల్లా భాస్కర్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మంతెన రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 06 :**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా హామీ మేరకు రైతులకు 12,000 రూపాయలు రైతు భరోసా,భూమిలేని రైతు కూలీలకు 12,000 రూపాయలు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,రేషన్ కార్డుల మంజూరు ఈ నెల 26 తేదీన చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హాందాన్,గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జవీద్ అక్రమ్,జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజ్,సేవాదళ్ సంతోష్,బొబ్బిలి రామకృష్ణ,ఈసా,అబ్దుల్ ఏజాజ్,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనితీరును ఓర్వలేకనే ప్రతిపక్షాల ఆరోపణలు

## – మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...

కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 06 :



రైతులకు అనుకూలంగా ప్రభుత్వ తీరును ఓర్వలేకనే బిజెపి,బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సాగుచేసే ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ.12 వేలు,భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు నా ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు.సన్నవడ్లు పండించే ప్రతి రైతుకు రెండు పంటలలో ప్రతి క్వింటాలుకు రైతు బోనస్,నిరుపేదలందరికీ రేషన్ కార్డులు,ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఈ నెల 26 నుండి అందిస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.తమ పార్టీల ఉనికికి ప్రమాదమని తెలిసే బిజెపి టిఆర్ఎస్ నాయకుల గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు.అరెస్టు భయంతో కేటీఆర్ ఆగమాగం మాట్లాడుతున్నారని,గత ప్రభుత్వ తప్పిదాల వల్లే ఆర్థిక పరిస్థితి దిగజారిందన్నారు.ఒక్కొక వ్యవస్థను సవరించుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు.రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం అండగా ఉంటామని, ఆరు గ్యారంటీ ల సంక్షేమాన్ని అందరికీ అందిస్తామన్నారు.రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజల్లో ఆనందోత్సవాలో ఉన్నారని,స్థానిక సంస్థలో నీరుగారిపోతమనే భయంతో ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హాందాన్, గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జవీద్ అక్రమ్, జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజ్,సేవాదళ్ సంతోష్,బొబ్బిలి రామకృష్ణ,ఈసా,అబ్దుల్ ఏజాజ్,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై సమ్మాలీల కలెక్టరేట్ ముట్టడి

కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్, జనవరి 06 :




సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీల ఆరవ రోజు సమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల నుండి ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ మాట్లాడటం రాష్ట్రవ్యాప్తంగా ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని కార్మికులకు భయభ్రాంతులకు గురిచేస్తూ ఎమ్మెల్యేస్ పాయింట్ల దగ్గర పోలీసులు పెట్టి బియ్యం సరఫరా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ ఒకరి అయినప్పటికీ పెరిగిన రేట్లు జీవో ఇచ్చే అధికారం ఆయనకే ఉన్నప్పటికీ రేట్లు వేతనాలను నాలుగు నెలల క్రితం పెంచడానికి అంగీకరించి జీవో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న సివిల్ సప్లైస్ కార్పోరేషన్ మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి స్పందించకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం బాధాకరమన్నారు.కార్మికులవేతనాలకి ప్రభుత్వ బడ్జెట్ కు సంబంధం లేకున్నా ప్రభుత్వం జీవో ఇవ్వకుండా సంక్రాంతికి ప్రజల్ని పస్తులుంచే ప్రయత్నం చేస్తున్నట్టుగా భావిస్తున్నామన్నారు.ఇప్పటికైనా వెంటనే జీవోను విడుదల చేసి సమ్మెను విరమింపజేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించి కమిషనర్ తో చర్చించమని కోరడమైనది అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమాన్లు సివిల్ సప్లై యూనియన్ జిల్లా కార్యదర్శి దేవేందర్ బాజన్న బాబర్ మౌలానా హైమద్ రాజశేఖర్ వెంకటేష్ ఫారూఖ్ జిల్లా నలుమూలల నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగుండం టౌన్ ప్లానింగ్ ఏసిపిని వెంటనే సస్పెండ్ చేయాలి

## – చర్యలు తీసుకోపోతే కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
## – ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య హెచ్చరిక

కబురు న్యూస్, రామగుండం జనవరి, 06:




రామగుండం కార్పొరేషన్ పరిధి కాశిపల్లి లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అక్రమంగా నిర్మించిన హెూటల్ శ్రీమయి లగ్జరీ వెనకాల నూతన భవనాన్ని తొలగించాలని రామగుండం నగరపాలక సంస్థ ఇన్చార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులలో చలనం లేదని, అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్న టౌన్ ప్లానింగ్ దిష్టిబొమ్మను స్థానిక చౌరస్తాలో దగ్ధం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ " రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ అనుమతులు మంజూరు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.కార్పొరేషన్ పరిధిలోని కాశి పల్లి లో శ్రీ మై లగ్జరీ హెూటల్ వెనకాల ఒక పెద్ద భవనం నూతనంగా నిర్మాణం జరిగిందని ఆ యొక్క భవనానికి ఎలాంటి సెల్లార్ అనుమతులు తీసుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ అనుమతితో అక్రమంగా సెల్లార్ను నిర్మించడం జరిగిందని మరి అనుమతి ఇవ్వడానికి ఆ భవనాన్ని సందర్శించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా అనుమతిచ్చారు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నూతన మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 174(5), 178(1) మరియు 181(2) ప్రకారం ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నూతన భవనం నిర్మాణం జరుగుతున్న సందర్భంలో ఇన్స్పెక్షన్ కి వెళ్లకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు భవనం పూర్తయిన అనంతరం అన్ఆథరైజ్డ్ కన్స్ట్రక్షన్ పెనాల్టీ వేసి చేతులు దులుపుకోవడం సరి అయిన చర్య కాదని అన్నారు. అనుమతి లేకుండా చిన్న రేకుల షెడ్డు వేసుకుంటేనే హుటాహుటిన టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి నిర్మాణాలను కూలగొడుతున్న అధికారులకు పారిశ్రామిక ప్రాంతంలో ఇంత పెద్ద భవనం అక్రమ నిర్మాణం అని తెలిసిన ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం అధికారుల అవినీతికి నిదర్శనమని అన్నారు కార్పొరేషన్ ప్రాంతంలో ఉన్నోళ్లకు ఒక చట్టం లేనోళ్లకు ఒక చట్టం లాగా కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరించడాన్ని తప్పుబట్టారు.కాశిపల్లి లో అక్రమంగా నిర్మాణం జరుగుతున్న భవనంపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రామగుండం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మానస్ కుమార్ నగర కార్యదర్శి ఆశాల నవీన్ నాయకులు రాణవేణి సుధీర్, వినయ్, పోతరాజు నాగరాజు, నాగరాజు ,నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ప్రత్యామ్నాయం డబ్ల్యూజేఐ మాత్రమే...

## – అధ్యక్ష, కార్యదర్శులు రాణా ప్రతాప్, రావికంటి

కబురు న్యూస్, న్యూస్ హైదరాబాద్:, జనవరి, 6

రాష్ట్రంలో ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తామేనని, దేశ కార్మిక రంగంలో బలమైన శక్తిగా ఉన్న బిఎంఎస్ ఆధ్వర్యంలోని తమ సంఘం మాత్రమే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పెద్ద దిక్కులా నిలుస్తుందని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర శాఖ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాణా ప్రతాప్, రావికంటి శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్రంలో సంఘ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రయత్నాలు, త్వరలో నిర్వహించనున్న జర్నలిస్టుల రాష్ట్రస్థాయి పురస్కారాలు, అక్రిడిటేషన్ల సమస్యలపై అనుసరించాల్సిన విధానాలపై సోమవారం హైదరాబాదులో రాష్ట్ర బాధ్యులతో కలిసి చర్చించారు.యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నందనం కృపాకర్, ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు బాలకృష్ణ, పవన్ ఈ భేటీలో పాల్గొన్నారు. హైదరాబాద్ లోని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యాలయాల్లో యాజమాన్య ప్రతినిధులు, ముఖ్య కార్యనిర్వహణాధికారులను కలుసుకొని డబ్ల్యూజేఐ సిద్ధాంతాలను వివరించడం,జర్నలిస్టుల అవార్డులకు సంబంధించిన కార్యక్రమానికి వారి నుంచి సహకారం కోరడంలో హైదరాబాద్ శాఖ సభ్యుల కృషిని ప్రశంసించారు. గత రెండు రోజుల వ్యవధిలో కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లను కలుసుకొని అక్రిడిటేషన్ కమిటీలలో డబ్ల్యూజెఐ ప్రతినిధ్యం కోసం ప్రభుత్వానికి సిఫారసు చేయాలన్న వినతికి వారు సానుకూలంగా స్పందించడాన్ని స్వాగతించారు.ఇప్పటికే యూనియన్ నాయకత్వం పర్యటించిన జిల్లాలలో సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, ఇంకా సంఘ కార్యకలాపాలు ప్రారంభించని జిల్లాలలో సమావేశాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యవర్గంలోని సభ్యులు పనిచేయాలని సూచించారు.రాష్ట్ర రాజధాని కేంద్రంలో జర్నలిస్టుల స్థితిగతులు, వారిపై జరుగుతున్న దాడులు, నివారణ మార్గాలపై త్వరలో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలన్న అభిప్రాయానికి వచ్చారు.

# పి. ఆర్. టి .యు .టి. ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన రిటైర్డ్ ఎంఇఓ ఛాయాదేవి మండల నోడల్ అధికారి ప్రభాకర్




కబురు న్యూస్, ధర్మారం జనవరి 06:

పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కెబద్రంలోని విద్యా వనరుల కేంద్రం ఆవరణలో పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు జాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టీఎస్ క్యాలెండర్ ను తాజారిటైర్డ్ ఎంఈఓ పి.ఛాయాదేవి మరియు మండల నోడల్ ఆఫీసర్ పోతు ప్రభాకర్ గారి చేతుల మీదుగా నూతన 2025 సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించరు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ : ఉపాధ్యాయుల అపరిస్కృత సమస్యల పరిష్కారం కోసం పి.ఆర్.టియు టి.ఎస్ మరింత పోరాటాలు చేయాలని,సంఘ సభ్యులందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు జాడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంకిడి రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవి రమేష్, మండల ఉపాధ్యక్షులు చక్రవర్తి శ్రీనివాస్ , కార్యదర్శి రమేష్ నాయక్, ధర్మారం హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీమతి మాలతిలత హెచ్ఎంలు ఎస్.మల్లారెడ్డి కాటం మదునయ్య,అరుణమేడం ఉపాధ్యాయులు కాట నరసయ్య, రమేష్ నాయక్, శ్రీనివాస్, సునీల్, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే టోర్నీకి పాలకుర్తి కేజీబీవీ విద్యార్థులు ఎంపిక..



కబురు న్యూస్, రామగుండం జనవరి,06:

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని పాలకుర్తి మండల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల కు పలువురు విద్యార్థులు సోమగూడంలో జరిగిన దృకెన్ కుంగ్, ఫు ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రాస్తాయి కరాటే టోర్నమెంట్లో పాలకుర్తి మండలం కేజీబీవీ కి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో గోల్డ్ మెడల్స్ 6,సిల్వర్ 6, బ్రోనజ్ 5సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లుఉత్తమ జాతీయ కుంగ్ ఫు అవార్డు గ్రహిత కే, సదానందం అభినదిచారు. అనంతరం కేజీబీవీ స్కూల్ యాజమాన్యం ఇంచార్జి ఎస్ ఒ కవిత, ఎం ఈ ఓ విమల,సాహితి, భావన, సుమతి,పీటీ సుజాత మాట్లాడుతూ మెడల్స్ సాధించిన విద్యార్థులు జాతీయస్థాయి టోర్నకి ఎంపిక అయ్యారని ఎంపికైన విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణలో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ (కరేట్ )లో ప్రావీణ్యం పొందాలని పాఠశాల యాజమాన్యం, మాస్టర్స్ రామ్ లక్ష్మీన్ కోరారు.చదువుపూర్తి అయ్యాక ఉద్యోగంలో కూడా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించవచ్చని వారు తెలిపారు.

# కనుక సోమేశ్వర కొండ కింద మహా అన్నదాన వితరణ



కబురు న్యూస్, జనవరి 06

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో కల అతి పురాతన ఏకశిలా పర్వతంపై స్వామివారు స్వయంభుగా వెలసిన ఎంతో ప్రాశస్త్యం గల శ్రీ కనకసోమేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రతి సోమవారం మహా అన్నదాన ప్రసాద వితరణ జరుగుతుంది ఈరోజు సరిగ్గా అన్నదాన కార్యక్రమం మొదలై పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాలం కావస్తున్నందున అలాగే ఇట్టి ఆచారానికి ప్రతి సంవత్సరం మొదటి సోమవారం రోజున అన్నదాత అయినటువంటి బండారి రమేష్ దంపతుల చేతుల మీదుగా ఈ సంవత్సరం మొదటి సోమవారం అయినా ఈరోజు ఆ పుణ్య దంపతుల చేతుల మీదుగా మహా అన్నదాన ప్రసాద వితరణ జరిగినది భక్తుల భజనల మధ్య ఇట్టి కార్యక్రమం జరిపిన రమేష్ దంపతులను దేవాలయ కమిటీ వారు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ కమిటీ చైర్మెన్ సంఘ గంగారాజం మాట్లాడుతూ ప్రతి సోమవారం స్వామివారి అన్న ప్రసాదనకు దాతల రూపంలో ఉన్న మహా భక్తులను పేరుపేరునా అభినందించినారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బలిజేపల్లి ప్రభాకర్ శర్మ దేవాదాయకమిటీ చైర్మన్ సంఘ గంగరాజము సామాజిక సేవకులు రుద్ర రాంప్రసాద్ డాక్టర్ రాజా గంగారాం ముష్కరి రమేష్ సుంకె ట జీవన్ సూర దివాకర్ చిప్ప శంకర్ ముత్యాల రమేష్ తొట్ల భూమారెడ్డి భక్తజనులు గ్రామస్తులు పాల్గొన్నారు

# తాడికల్ జిపిలో డిఎల్పిఓ శ్రీనివాస్ విచారణ...

**- విచారణలో సేకరించిన బాధితుల, గ్రామస్తుల అభిప్రాయాలను నివేదికల రూపంలో కలెక్టర్ కు నివేదిస్తాం..**
**- హుజురబాద్ డిఎల్పిఓ శ్రీనివాస్...**

కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 6
కలెక్టర్ ఆదేశం మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుల సమక్షంలో విచారణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హుజురాబాద్ డిఎల్పిఓ పాత శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డిఎల్పిఓ శ్రీనివాస్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం తాడికల్ గ్రామం నుండి



ఎరడపల్లి మీదుగా వీణవంక మండలం చల్లూర్ వరకు రహదారి విస్తరణ పనులు నిర్వహించడం జరుగుతుందని, రహదారి విస్తరణ లో తాడికల్ గ్రామంలో నివాస గృహాలు పోతున్నాయని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో బాధిత కుటుంబ సభ్యులు విన్నవించుకోగా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు తాడికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుల సమక్షంలో విచారణ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ విచారణలో గ్రామస్తుల ద్వారా సేకరించిన వాంగ్మూలాన్ని, అభిప్రాయాలను నివేదికల రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాసగొని ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి వీర ప్రతాప్, శంకరపట్నం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు దొంగల రాములు, కీసర సుజాత సంపత్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆడెపు అజయ్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆరేపల్లి ఓదెలు, ఆడెపు రాజు, ఆడెపు ఓదెలు, ఆడెపు రాజ్ కుమార్, గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల నిరసన



కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్
రైతుభరోసా పేరిట సీఎం రేవంత్ అన్నదాతలకు చేసిన దగాపై నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తా లో బీఆర్ఎస్ శ్రేణులతో నిరసన చేయడం జరిగిందిఏటా రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని ఏడాది పాటు ఊరించి ఊరించి చివరికి 12 వేలే ఇస్తామని ఉసురు తీసిన ముఖ్యమంత్రి మోసానికి నిరసనగా రైతు డిక్లరేషన్ కాపీకి, గ్యారెంటీ కార్డులకు



గొయ్యి తీసి బొందపెట్టే కార్యక్రమంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి తో పాటుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త మండలాల ఏర్పాటులో చల్లూరు ఉండేనా...???

**- చల్లూరు గ్రామస్తుల కల నెరవేరేనా...??**

కబురు న్యూస్, వీణవంక, జనవరి 6.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు, గ్రామాల అభివృద్ధి కొరకు, ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతూ, మండలాల ఏర్పాటుకు కసరత్తు చేపట్టింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా కొత్త మండలాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. వీణవంక మండలంలోని చల్లూరు గ్రామాన్ని మండలంగా మార్చాలని, గత ఐదేళ్లుగా ఆనాటి ప్రజా ప్రతినిధులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, చల్లూరు మండల ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. బి ఆర్ ఎస్ మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావు



చల్లూరు మండలంలో మారుస్తామని, హుజురాబాద్ బై ఎలక్షన్ ప్రచారంలో హామీ ఇచ్చారు. చల్లూరు గ్రామం అన్ని రకాలుగా భౌగోళికంగా, ప్రకృతి వనరులు, రవాణా, వ్యాపారం, మౌలిక సదుపాయాలు కలిగి పుష్కలమైన నీటి వనరులతో సకల సౌకర్యాలు ఉన్నయని, చల్లూరు మండలాన్ని చేసినట్లయితే, అన్ని రకాలుగా అన్ని గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయని, ఉపాధి అవకాశాలు, మరిన్ని పెరుగుతాయని, పరిపాలన సౌలభ్యం సులువు అవుతుందని, మేధావులు, విద్యావేత్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యువకులు, వ్యవసాయదారులు , వ్యాపారస్తులు సంయుక్తంగా చల్లూరు మండలం ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మద్దతు తెలిపిన జమ్మికుంట నాయకులను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు

కబురు న్యూస్,జమ్మికుంట జనవరి 6
తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ కు మద్దతుగా హైదరాబాద్ కు వెళ్లిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావులి ని మాదాపూర్ పోలీసులు అరెస్టు చేసి మోకిలా పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది..అరెస్టయిన వారిలో జమ్మికుంట పీ ఏ సీ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ,హుజూరాబాద్ ఎం పీ పి సురేందర్ రెడ్డి ,హుజూరాబాద్ పీ ఏ సి ఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి ,పొనగంటి శ్రీదర్,పనికారి రమేశ్,రాజు,ప్రవీణ్, వీరితో పాటు 40 మందిని అరెస్ట్ చేసి పోలిస్ స్టేషన్ కి తరలించారు..





# ఈ నెల 10న ముక్కోటి ఏకాదశి..!

**- ఆదివరాహస్వామి క్షేత్రంలో స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం**

కబురు న్యూస్, రామగిరి జనవరి 6:
ఈనెల 10న శ్రీ ఆదివార స్వామి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో కె కాంతరెడ్డి తెలిపారు.
కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు పుణ్యక్షేత్రమైన ఆదివరాహస్వామి క్షేత్రంలో ఈనెల 10న ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శనార్థం భక్తులు చేసుకున్నందుకు ఆలయ కార్యనిర్ణాధికారి కాంత రెడ్డి




ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివరహా క్షేత్రంలోని కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఉత్తర ద్వారం నుండి భక్తులు ప్రవేశించి సప్త ద్వారాల గుండా స్వామివారిని అమ్మవార్లను దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. పాల కడలిలో దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం చేసుకునే విధంగా భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ముక్కోటి ఏకాదశి రోజున స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుని కోరిన కోర్కెలు కోరుకొని శుభప్రదం పొందగలరని ఆలయ కార్యనిర్ణ అధికారి కొసనకాంతరెడ్డి కోరారు.

# బిజెపి కార్యాలయాల ముట్టడి విజయవంతం

**- కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో అంబేద్కర్ అవమానించినందుకు జాతీయ మాల మహానాడు నిరసన ర్యాలీ**
**- మమ్ములను అరెస్టులు చేస్తే భయపడేది లేదు ఎన్ని పోరాటాల కైనా సిద్ధం**
**- వెంటనే అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేసిన**
**- జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జి.చెన్నయ్య మాల మహానాడు జేఏసీ నాయకులు**

కబురు న్యూస్,సంగారెడ్డి/హైదరాబాద్
ఇటీవల ఢిల్లీలో పార్లమెంట్ సాక్షిగా పార్లమెంట్లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ను అవమానించిన యావత్ భారత దేశ దళిత బహుజన ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరించిన తీరుకు నిరసనగా మాల సంఘాల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బిజెపి కార్యాలయాల ముట్టడిలో భాగంగా నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య నాయకత్వంలో పెద్ద ఎత్తున మాల సంఘాల నాయకులు కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి బిజెపి కి అమిత్ షా కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముట్టడించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ కో చైర్మన్ లు బూర్గుల వెంకటేశ్వర్లు,చెరుకు రాంచందర్, గోపోజు రమేష్,ఎస్ నాను, కె.ఇందిరా,తాలూకా అనిల్ గాజుల నాగరాజు గోకుల్ కళ్యాణ్,దాసరి భాస్కర్ ,బొట్టు బాలకృష్ణ, ప్రభాకర్, ఆకాశ్,కె బి రాజు, రామ్మోహన్ తదితరుల ను అరెస్టు చేసి కాంచన్ బాగ్ పోలీసు స్టేషన్ కు తరలించారు.



# మానవత్వం చూపిన మిత్రబృందం

కబురు న్యూస్, రామగిరి జనవరి 6.
రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన గొల్లపల్లి మధు ఇటీవల స్వర్గస్తులైనారు వారిది నిరుపేద కుటుంబం మరియు వారి భార్య తిరుప చెవిటి,ముగా అయినప్పటికీ కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గొల్లపల్లిమధు మిత్రులు ఎంపటి శశి కుమార్ ఆధ్వర్యంలో ఒసీపీ టు ,రిలే ఎ కార్మికులు ,



పన్నూరు గ్రామ కుమ్మరి కుల సంఘం మరియు వారి కుల బంధువుల సహకారంతో 40000 రూపాయలను జమ చేసి ఈరోజు తిరుప కు అందజేయడం జరిగింది.మా మిత్రుడు గొల్లపల్లి మధు భౌతికంగా దూరం అయిన మానసికంగా ఎపుడు మా మదిలో ఉంటాడు అని ,మిత్రుడి కుటుంబానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒర్రె సదయ్య, మర్రి సంతోష్, భాస్కరరావు, రవిశంకర్, సదానందం ,బర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా గోత్ర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు మాజీ ఎంపీ ఉన్నతాధికారులు

కబురు న్యూస్, వరంగల్ జిల్లా జనవరి 6
ఎమ్మెస్ రిసార్ట్ ఉనికిచెర్ల రోడ్ లోని బంజారా గోత్ర క్యాలెండర్ రంగా రంగా వైభవంగా ప్రభుత్వ చీఫ్ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రవీందర్ రెడ్డి. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. మాజీ పార్లమెంట్ సభ్యులు. అజ్మీరా సీతారాం నాయక్. మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్. పొరికా వీరన్న నాయక్ మాజీ జెడ్పిటిసి గుగులోతు వీరమ్మ గోపి సింగ్ నాయక్ . బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వియన్ నాయక్ ప్రధాన కార్యదర్శి ధారావత్ గిర్మోజి నాయక్ (తెలంగాణ గ్రామీణ బ్యాంక్ స్పెషల్ ఆఫీసర్ మేనేజర్)అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్ . ఏసిపి.భానోత్ నందిరాం నాయక్. అజ్మీరా పెద్దన్నకుమార్ నాయక్. రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్



మాలోత్ చందు నాయక్. అజ్మీర రామ్ కిషన్ నాయక్ డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా గుగులోతు సదర్ లాల్ నాయక్ కరెంట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ డి ఎస్ వెంకన్న ఆర్డీవో స్టేషన్ ఘనపూర్ బిజెపి. రాష్ట్ర మహిళా కార్యదర్శి. అజ్మీర కృష్ణవేణి సీనియర్. కరెంట్ డిపార్ట్మెంట్ కంపెనీ కార్యదర్శి అజ్మీర శ్రీరాం నాయక్. జర్నలిస్టులు . బానోతు వెంకన్న నాయక్ లావుడియా రాజు నాయక్ భూక్యా శ్రావణ్ నాయక్. అర్పిత లక్ష్మణ్ నాయక్ గిర్మోజీ నాయక్. ఆకృతి డెవలపర్స్ సీఈఓ రవీందర్ నాయక్ శ్యామల్ నాయక్. నాయక్ కార్ అధినేత చందు నాయక్. డాక్టర్ బానోత్ స్వామి నాయక్ డాక్టర్ భోజనా నాయక్ డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్ ఎల్ ఎస్ పి హెచ్ ఈశ్వర్ సింగ్ నాయక్ కిషన్ నాయక్ మహిళా ప్రతినిధులు ఉషా నాయక్ ఆంగోతు రమా నరేష్ నాయక్. భూక్య.సోమ్లా నాయక్ . సిపిఎం జిల్లా కార్యదర్శి వీరన్న నాయక్ హేమా నాయక్ ధరం సింగ్ లావుడియా వనిత గోవర్ధన్ గులాబ్ సింగ్ డాక్టర్ చందు గంగు నాయక్ రమేష్ గణపతి సునీల్ రాందాస్ సంతోష్ మురళి సునీల్ ఆకృతి డెవలపర్స్ సభ్యులు మోహన్ నాయక్ తేజావాత్ జవహర్లాల్ నాయక్ రామల్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ప్రత్యామ్నాయం డబ్ల్యూజేఐ మాత్రమే...

– అధ్యక్ష, కార్యదర్శులు రాణా ప్రతాప్, రావికంటి





**కబురు న్యూస్, శంకరపట్నం జనవరి, 6**

రాష్ట్రంలో ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తామేనని, దేశ కార్మిక రంగంలో బలమైన శక్తిగా ఉన్న బిఎంఎస్ ఆధ్వర్యంలోని తమ సంఘం మాత్రమే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పెద్ద దిక్కులా నిలుస్తుందని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర శాఖ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాణా ప్రతాప్, రావికంటి శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్రంలో సంఘ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రయత్నాలు, త్వరలో నిర్వహించనున్న జర్నలిస్టుల రాష్ట్రస్థాయి పురస్కారాలు, అక్రిడిటేషన్ల సమస్యలపై అనుసరించాల్సిన విధానాలపై సోమవారం హైదరాబాదులో రాష్ట్ర బాధ్యులతో కలిసి చర్చించారు.యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నందనం కృపాకర్, ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు బాలకృష్ణ, పవన్ ఈ భేటీలో పాల్గొన్నారు.హైదరాబాద్ లోని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యాలయాల్లో యాజమాన్య ప్రతినిధులు, ముఖ్య కార్యనిర్వహణాధికారులను కలుసుకొని డబ్ల్యూజేఐ సిద్ధాంతాలను వివరించడం,జర్నలిస్టుల అవార్డులకు సంబంధించిన కార్యక్రమానికి వారి నుంచి సహకారం కోరడంలో హైదరాబాద్ శాఖ సభ్యుల కృషిని ప్రశంసించారు.గత రెండు రోజుల వ్యవధిలో కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లను కలుసుకొని అక్రిడిటేషన్ కమిటీలలో డబ్ల్యూజెఐ ప్రతినిధ్యం కోసం ప్రభుత్వానికి సిఫారసు చేయాలన్న వినతికి వారు సానుకూలంగా స్పందించడాన్ని స్వాగతించారు.ఇప్పటికే యూనియన్ నాయకత్వం పర్యటించిన జిల్లాలలో సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం,ఇంకా సంఘ కార్యకలాపాలు ప్రారంభించని జిల్లాలలో సమావేశాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యవర్గంలోని సభ్యులు పనిచేయాలని సూచించారు.రాష్ట్ర రాజధాని కేంద్రంలో జర్నలిస్టుల స్థితిగతులు, వారిపై జరుగుతున్న దాడులు, నివారణ మార్గాలపై త్వరలో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలన్న అభిప్రాయానికి వచ్చారు. 20 వరకు దరఖాస్తులకు ఆహ్వానం...జర్నలిస్టులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, ఉత్తమ జర్నలిస్టులను ప్రోత్సహించేందుకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల పురస్కారాలకు ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.రాష్ట్రంలోని జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లాలకు చెందిన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 2,000 వేల ఆర్థిక విరాళం...

– రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య...

**కబురు న్యూస్, వీణవంక, జనవరి 6.**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల వేణు అనారోగ్యం తో మరణించగా, విషయం తెలిసిన వెంటనే,రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం 2000 వేల రూపాయలను,మృతుని తండ్రి సమ్మయ్య కు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ శ్రీ పోతుల నర్సయ్య వెంట మాజీ సర్పంచ్ అడిగొప్పుల సత్యనారాయణ,మాజీ వార్డ్ మెంబర్లు ఒడ్డేపల్లి అరుణ, రాజు,అంబాల మధునయ్య,మల్లేష్,రాజేష్,సంపత్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎరడపల్లి జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల ఉదారత...

– సొంత కరుచులతో మరమ్మత్తు...



**కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 6**

పూర్వ విద్యార్థులు పాఠశాలలో విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదాన్ని గమనించి ఆ పాఠశాలలో పూర్వం విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు ఉదరతను చాటి మరమ్మత్తు పనులు సొంత ఖర్చులతో నిర్వహించినట్లు పూర్వ విద్యార్థి, టిఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు అఫ్జల్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అఫ్జల్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రవేశ మార్గంలో గల స్కూల్ గేటుకు ఉండే పిల్ల శిథిలమై ప్రమాదం పొంచి ఉందని, ఏ టైం లో పిల్లర్ కూలిపోయి విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని కలత చెంది. పాఠశాలలో పూర్వ విద్య అభ్యసించిన విద్యార్థులందరూ సొంత ఖర్చులతో పాఠశాల గేట్ పిల్లర్ ను మరమ్మత్తు చేయించినట్లు అఫ్జల్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం అభినందనలు, విద్యార్థులు పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సరీలను పరిశీలించిన డి ఆర్ డి ఓ.

**కబురు న్యూస్, రామగిరి జనవరి 6**




మంగళవారం రోజు డి ఆర్ డి ఓ కాలిందిని నాగేపల్లి మరియూ నవాబ్ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీలను పరిశీలించడం జరిగింది, సిబ్బందికి తగుసలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజా రాణి, ఏపీవో ఈసీ లక్ష్మణ్, టీఏ లు సుప్రియ మరియు అఖిల, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియూ వనసేవక్ లు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే కౌశివరెడ్డికి మద్దతు తెలిపిన జమ్మికుంట నాయకులను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు

**కబురు న్యూస్,జమ్మికుంట జనవరి 6**




తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ కు మద్దతుగా హైదరాబాద్ కు వెళ్లిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావులి ని మాదాపూర్ పోలీసులు అరెస్టు చేసి మోకిలా పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది..అరెస్టయిన వారిలో జమ్మికుంట పీ ఏ సీ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ,హుజూరాబాద్ ఎం పీ పి సురేందర్ రెడ్డి ,హుజూరాబాద్ పీ ఏ సి ఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి ,పొనగంటి శ్రీదర్,పనికారి రమేశ్,రాజు,ప్రవీణ్, వీరితో పాటు 40 మందిని అరెస్ట్ చేసి పోలిస్ స్టేషన్ కి తరలించారు..

# రాష్ట్రస్థాయి 4x100 రిలే పరుగు పోటీలో రజత పతకం పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

– కల్వచర్ల జెడ్పిహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ (హిందీ) మల్లారపు శంకర్

– ఉపాధ్యాయ వృత్తితోపాటు అథ్లెటిక్ గా రాణింపు

**కబురు న్యూస్, రామగిరి జనవరి 6.**




భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్దపెల్లి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ గా కొనసాగుతూ..రామగిరి మండలం కల్వచర్ల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(హిందీ) గా పనిచేస్తున్న మల్లారపు శంకర్ హైదరాబాద్ లోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో జరిగిన 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్షిప్ పోటీలలో 4x100 (400 మీటర్ల) రిలే పరుగు విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలో పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొని ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకం పొందారు. 55ం పురుషుల విభాగం ఐదు కిలోమీటర్ల నడక పరుగులో కూడా పాల్గొన్నారు.పెద్దపల్లి జిల్లా భోజన్నపేటకు చెందిన మల్లారపు శంకర్ భారత స్కౌట్ సెండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ గా కొనసాగుతున్న తను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులకు హిందీతో పాటు ఖాళీ సమయంలో పలు క్రీడలలో తర్ఫీదునిస్తూ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఇస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 19 జిల్లాల నుండి 930 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ ఈవేంట్లో పెద్దపల్లి జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గజ్వేల్లి పురుషోత్తం, కళ్లెం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాస్టర్స్ క్రీడాకారులతో పాల్గొని రెండు స్వర్ణ, నాలుగు రజిత, మరియు ఆరు కాంస్యలతో 12 పతకాలు పొందగా మొదటిసారి పాల్గొని రజత పతకం పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మల్లారపు శంకర్ తెలిపారు. తనను ప్రోత్సహించి, అవకాశం కల్పించిన పెద్దపెల్లి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తోటి ఉపాధ్యాయుడు రజత పతకం పొందడం పట్ల కల్వచర్ల జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# అత్యాధునిక సౌకర్యాలతో ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను వర్చువల్ ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

**కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 6**




**ఈ సందర్భంగా ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ.**

హైదరాబాద్ అభివృద్ధి చెందిన నగరంగా గుర్తించి, దీన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఒక గొప్ప విజనరీతో రూ.413 కోట్లతో చర్లపల్లి టెర్మినల్ నిర్మాణం చేసి తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తున్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ శు భాకాంక్షలు.గతంలో రైల్వే బడ్జెట్ ప్రత్యేకంగా ఉన్నప్పటికీ.. 70-80 ఏళ్లు రైల్వే స్టేషన్లు పాతబడుతున్నప్పటికీ కేవలం రూ. 5 -10 కోట్లతో తూతూమంత్రంగా మెరుగులు దిద్దే పనులు జరిగాయి తప్పితే ఎక్కడా కూడా సంపూర్ణంగా అభివృద్ధి జరగలేదు. పెరిగిన జనాభా, వారి అవసరాలకు తోడుగా గొప్పగా నిర్మాణం జరగాల్సిన రైల్వేస్టేషన్లు..దుర్గంధ పూరితంగా తయారయ్యాయి.నేడు దేశ వ్యాప్తంగా ప్రపంచ దేశాలతో పోటీపడే విదంగా మోడ్రన్ రైల్వేస్టేషన్లు నిర్మాణం జరుగుతున్నాయి. కాజీపేట -బల్లార్షా వరకు 4 లైన్ల నిర్మాణం చేపట్టింది.దేశ వ్యాప్తంగా రైల్వే లైన్ల విద్యుదీకరణ కోసం ప్రధాని నరేంద్ర మోదీ గారు తీసుకున్న చర్యలు గొప్ప ఫలితాలను ఇస్తున్నాయి.సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లను రూ. 2 వేల కోట్లకు పైగా నిధులను వెచ్చించి ఎయిర్ పోర్టుల తరహాలో అభివృద్ధి చేయడం శుభపరిణామం. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం అనేక రైల్వేలైన్లకు నిలయం. రైల్వే ప్రాపర్టీస్, రైల్వే ఉద్యోగుల నిలయంగా ఉంది.మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గంలోని చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఇంత గొప్పగా నిర్మాణం జరగడంతో ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలు అందనున్నాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారత్న అవార్డు అందుకున్న కళాధర్ రెడ్డి.


**కబురు న్యూస్, రామగిరి జనవరి 6.**




రామగిరి మండలం పన్నూరు కు చెందిన కళాధర్ రెడ్డి విద్యారత్న అవార్డును అందుకున్నారు.గత నెల విద్యారత్న నేషనల్ అవార్డుకు ఎన్నికై 15-12-2024 రోజున ఢిల్లీ రాజధాని సాయి మందిరంలో అవార్డు కార్యక్రమానికి కొంతమంది అనివార్య కారణాల వలన రానివారికి అం ఉన్నదులో నేను ఇట్టి అవార్డులను ఆదివారం రోజు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇవ్వడం జరిగింది ఇట్టి అవార్డును నేను విద్యారత్న నేషనల్ అవార్డును డి ఎస్ ఏ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల సుదర్శన్ మరియు జాతీయ కమిటీ సభ్యులు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భూ పెల్లి జ్యోతి మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు అందజేసినారు నేను అనగా కదా రెడ్డి రాంనగర్ వాస్తవ్యులు విద్యారత్న అవార్డుకు ఎంపికకు కారణాలు నేను విద్యారంగంలో దాదాపు 20 సంవత్సరాల నుండి పాఠశాల హెడ్మాస్టర్ గా కరస్పాండెంట్ గా విద్యార్థుల యొక్క అభివృద్ధికి మరియు సామాజిక సేవలో భాగంగా అప్పుడు మెదడు వాపు వ్యాధి వ్యాప్తి చెందుతున్న సమయంలో బెలడోనా మాత్రలు మా విద్యార్థులకు మరియు పరిసర ప్రాంతాల వాసులకు ఉచిత పంపిణీ అనాధ పాఠశాలలకు నేను మరియు విద్యార్థులు ఆర్థిక సాయం అంద విద్యార్థుల పాఠశాలలకు నేను మా విద్యార్థులు ఆర్థిక సహాయం మనదేశంలో భూకంపాలు సంభవించిన లాతూర్ వారికి నేను మా విద్యార్థులు అత్యధిక మొత్తంలో సహాయము సమాజంలో అంటరానితనము పాఠశాలలో సహపంక్తి భోజనాలు అన్ని కులాలు సమానంగా ఏర్పాటు చేయడం మూఢనమ్మకాలపై అనేక కార్యక్రమాలు ఏర్పాటు విద్యావంతుల వేదిక ద్వారా తెలంగాణ ఏర్పాటుకు ప్రజలను చైతన్యము ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత విద్యా బోధన వీటిని దృష్టిలో ఉంచుకొని ఇట్టి అవార్డుకు ఎంపిక జరిగింది ఇట్టి అవార్డుకు సెలక్షన్ కమిటీ మహిళా అధ్యక్షురాలు జూపల్లి జ్యోతి మరియు రాష్ట్ర కమిటీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మరియు జాతీయ సభ్యులు ఇట్టి అవార్డును ఆదివారం సాయంత్రం 6 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వారి చేతుల మీదుగా అందజేశారు.

# టేకుమట్ల మండల కేంద్రానికి ఆధార్ కేంద్రంతో పాటు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం...

కబురు న్యూస్, టేకుమట్ల జనవరి 6




టేకుమట్ల... మండల కేంద్రంలో ఎం.ఎల్.ఏ కి సిపిఐ ... ఏం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది...ఈ సందర్భంగా మాట్లాడుతూ టేకుమట్ల మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడం తో ఆధార్లో తప్పు పడ్డ చిన్న పిల్లల పేర్లు ఆధార్ కార్డులోఎక్కించాలన్న మొగుళ్లపల్లి చిట్యాల మండలాలకు వెళ్లి... మీ సేవ కేంద్రాల చుట్టూ ప్రజలు తిరుగుతున్నారు ఆయన కూడా పనులు కావడం లేదు ప్రజలు ఇబ్బంది పడతా ఉన్నారు అక్కడ నెట్వర్క్ ప్రాబ్లం ఉంటే ఒకటికి పది సార్లు తిరిగే పరిస్థితి వస్తున్నది కావునఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని మరియు పరకాల నుండి మొగుళ్ళపల్లి వయా నవాబుపేటసుబ్బక్కపల్లె సోమనపల్లి అంకుసాపూర్ టేకుమట్ల మండల కేంద్రం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే తో విజ్ఞప్తి చేయడం జరిగింది తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంధం శంకర్ పాల్గొన్నారు

# శంకరపట్నం మండలం డప్పు కళాకారుల అధ్యక్షునిగా చల్లూరి రాజేందర్ మాదిగ నియామకం...

- కృతజ్ఞతలు తెలిపిన రాజేందర్...

కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 6

డప్పు కళాకారుల మండలాధ్యక్షునిగా సల్లూరి రాజేందర్ ఏకగ్రీవంగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడారు.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంగా ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వేల గొంతుకల మాదిగల మహా ప్రదర్శనకు రాష్ట్ర డప్పు కళాకారుల కోఆర్డినేటర్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి రామంచ భరత్, కరీంనగర్ జిల్లా డప్పు కళామండలి అధ్యక్షులు అంబాల ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో, శంకరపట్నం మండలం అధ్యక్షునిగా చల్లూరి రాజేందర్ మాదిగ నియమించినట్లు చెప్పారు. రాజేందర్ తె తన నియామకానికి కృషి చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులకు కుల బాంధవులకు



రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెజ్జంక్ అనిల్ మాదిగ, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి తుంగ ఆంజనేయులు మాదిగ, రాష్ట్ర నాయకులు ఆడ నరసయ్య మాదిగ, శంకరపట్నం మండలం అధికార ప్రతినిధి కోడూరి మహేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కలకోట సమ్మయ్య మాదిగ, శంకరపట్నం మండల ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి యమునూరు నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మాదిగ ఉపకులాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కబురు న్యూస్, దిన పత్రిక మెదక్ నర్సాపూర్

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (61)ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు.పింఛన్ల కొరకు-03, భూ సమస్యల- 20, ఇందిరమ్మ ఇండ్ల కొరకు-11, ఇతర సమస్యలు-27 ఉన్నాయన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి




కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను



వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, ఇతర శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...



- మాజీ జెడ్పీటిసి శ్రీనివాస్ గౌడ్...

కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 6

గ్రామీణ ప్రాంతాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టీపీసీసీ సభ్యులు మాజీ జెడ్పీటిసి బత్తిని శ్రీనివాస గౌడ్ అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన మాజీ జెడ్పీటిసి శ్రీనివాస గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం, జిల్లాకు చెందిన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ శాసనసభ్యులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని గరమిణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా నిధులను విడుదల చేస్తున్నారని, అందులో భాగంగా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం, ప్రజా అవసరాలకు కావలసిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి నిధులు విడుదల చేయడం జరుగుతుందని, రాష్ట్ర అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆదేపు అజయ్, సీనియర్ నాయకులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ నాయకులు పంజాల వెంకటేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 6

ఫిబ్రవరి 7 న జరిగే లక్ష డబ్బులు, వెయ్యి గొంతుల హైదరాబాద్ లో జరిగే మహాకళ ప్రదర్శన విజయవంతం చేయడంలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం మానకొండూర్ మండల కేంద్రానికి విచ్చేసిన వెయ్యి గొంతులు, లక్ష డబ్బుల కళా బృందానికి ఘనంగా స్వాగతం పలికి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి తుంగ ఆంజనేయులు మాదిగ మానకొండూరు మండల ఇంచార్జ్ ఎలకపల్లి పౌలు మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రామంచ భరత్ మాదిగ వెయ్యి గొంతులు, లక్ష డబ్బులు సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకట్ స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ హాజరై మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తర్వాత




కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుందని దానికి నిరసనగా మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న కళాకారుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహెూత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి 30 సంవత్సరాల మాదిగల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు,లేని పక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు ఆడెపు నరసయ్య మాదిగ ఎమ్మెస్ పి




కేశవపట్నం మండల అధ్యక్షులు కలగోట సమ్మయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ కేశపట్నం అధికార ప్రతినిధి కోడూరి మహేందర్ మాదిగ తిమ్మాపూర్ మండల్ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ అల్వాల సంపత్ మాదిగ దావు అనిల్ మాదిగ బెజ్జంకి మండలం ఇంచార్జ్ జనగాం శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాతాంగి జితేందర్ మాదిగ కొండ్ర వెంకటస్వామి మాదిగ రామగిరి సుమన్ మాదిగ ఎమ్మార్పీఎస్ పాల్గొన్నారు. కళామండలి మానకొండూర్ మండల అధ్యక్షులుగా నక్క మల్లేష్ మాదిగ కేశవపట్నం కళామండలి మండల అధ్యక్షునిగా చల్లూరి రాజేందర్ మాదిగ ఉపకులాల కల మండ ఇన్చార్జిలుగా పానేటి దుర్గయ్యనూనె మల్లయ్య ను నియమించడం జరిగినది

# ప్రజావాణిలో నీటి సమస్యలపై హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా





కత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని.. వివిధ డివిజన్లలో ఆదర్శనగర్, దేవభూమి నగర్, మెట్కాన్ గూడ, శారదా కాలనీ, కెకెఎమ్ నగర్, రాజీవ్ గాంధీనగర్, కళావతి నగర్, శ్రీవేను ఎంక్లవ్, చింతల్ సూరారం కాలనీ, జగద్గిరిగుట్టలో నీళ్లు లో ప్రెజర్ మరియు సరిపడే త్రాగు నీటి సమస్యలపై జనరల్ మేనేజర్ అశోక్ మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా అధికారులను నిలదీసి...ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు.అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజల సంక్షేమం కోసమే అన్నారు.ప్రజావాణిలో వచ్చిన సమస్య పరిష్కరించే ప్రయత్నం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన విధానం అధికారులు మర్చిపోయి.. ఈ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు .మళ్లీ ఈ విధంగా చేస్తే గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని .. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారుల పై మండిపడ్డారు..

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరాగాంధీ మెమోరియల్ మండల్ లెవెల్ పోటీలు

- ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా



కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని చింతల్ హెచ్ఎంటి గ్రౌండ్ లో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17, అండర్-14 మండల స్థాయి కోకో- కబడ్డీ పోటీలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్



ప్రారంభించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ వశిష్ట విద్యాలయం మరియు నార్త్ సిటీ హై స్కూల్ ఇరు జట్ల మధ్య టాస్ గెలిచిన జట్టును అభినందించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల ఉత్సాహం పెరుగుతుంది.. అలాగే ఈ పోటీ



సమాజంలో ప్రతి సమస్యను ఎదుర్కొనే ధైర్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు,యువజన నాయకులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు అమ్మే గుర్తొచ్చింది..

## చిరంజీవి ప్రశంస నాకు పెద్ద అవార్డు



**కబురు సినిమా జనవరి 6:**
'గేమ్ ఛేంజర్' లో పోషించిన పార్వతి పాత్ర తన కెరీర్‌లోనే ది బెస్ట్ అని అన్నారు నటి అంజలి . ఆ సినిమాలో నటించిన తర్వాత ఆలోచనా ధోరణిలో మార్పొచ్చిందని తెలిపారు. రామ్ చరణ్ హీరోగా శంకర్ తెరకెక్కించిన చిత్రమిది. చరణ్ ద్విపాత్రాభినయం చేయగా అంజలి, కియారా అద్వాణీ హీరోయిన్లుగా నటించారు. శ్రీకాంత్, నవీన్ చంద్ర, సునీల్, ఎస్.జె. సూర్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కాబోతున్న సందర్భంగా అంజలి.. విలేకరులతో ముచ్చటించారు. ఆ వివరాలివీ..

**మీరు నటించిన రెండు చిత్రాలు సంక్రాంతికి విడుదలవుతుండడం ఎలా అనిపిస్తోంది?**

అంజలి: ఏ యాక్టర్‌కు అయినా తమ సినిమా సంక్రాంతికి వస్తుంటే సంతోషంగా ఉంటుంది. నేను నటించిన 'గేమ్ ఛేంజర్', 'మదగజరాజ' (విశాల్ హీరో) రిలీజ్ అవుతుండడం రెట్టింపు ఆనందం. రెండింటినీ ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది.

**'గేమ్ చేంజర్'లోని మీ రోల్ గురించి చెబుతారా?**

అంజలి: నేనిందులో పార్వతి పాత్ర పోషించా. మా అమ్మ పేరు అదే. నా కారెక్టర్ పేరు పార్వతి అని శంకర్ చెప్పగానే మా అమ్మే గుర్తొచ్చింది. ఆ విషయాన్ని అందరితో పంచుకోవాలని ప్రీ రిలీజ్ ఈవెంట్ వరకూ వేచి చూశా. పార్వతి రోల్ నా నుంచి చాలా డిమాండ్ చేసింది. దానికి తగ్గట్టే నటించాననుకుంటున్నా. కొన్ని సన్నివేశాల్లోని నా అభినయాన్ని శంకర్ మెచ్చుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. 'గేమ్ ఛేంజర్' నా కెరీర్‌లో ది బెస్ట్ చిత్రం, పార్వతి ది బెస్ట్ కారెక్టర్ అవుతుంది. నాకే కాదు ఈ సినిమాకి పనిచేసిన వారందరికీ మంచి గుర్తింపు దక్కుతుంది.

**'గేమ్ ఛేంజర్'.. ఆ పాట చూస్తే చాలు టికెట్ డబ్బులు వచ్చేసినట్లే: ఎస్.జె. సూర్య**

**పార్వతి కోసం ఎలా సన్నద్ధమయ్యారు?**

అంజలి: దాని కోసం ప్రత్యేకంగా సన్నద్ధం కాలేదు. సస్పెన్స్, ట్విస్టులతో కూడిన పాత్రని శంకర్ ఇప్పటికే చెప్పారు. అందుకే ఇప్పుడు నేను దాని గురించి ఎక్కువ రివీల్ చేయలేను. తెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకుడికి కొత్త అనుభూతి కలుగుతుంది. షూటింగ్ పూర్తయిన తర్వాత కూడా పార్వతి జ్ఞాపకాలు నన్ను వెంటాడేవి. అంతగా కనెక్ట్ అయిపోయా.

**సినిమాని చూసిన చిత్ర బృందంలోని కొందరు మీకు జాతీయ అవార్డు వస్తుందంటున్నారు?**

అంజలి: ఈ సినిమా కథ వింటున్నప్పుడు నేనూ అలానే ఊహించుకున్నా. జాతీయ అవార్డు వచ్చేంత స్కోప్ ఉన్న పాత్ర అది. అందరూ అంటున్నట్టుగా అదే నిజమైతే అంతకన్నా గొప్ప విజయం ఏముంటుంది. నా నటనను చిరంజీవి మెచ్చుకున్నారని తెలిసింది. అదే పెద్ద అవార్డుగా భావిస్తున్నా.

**మీరు ఎదుర్కొన్న సవాళ్లేంటి?**


అంజలి: సమాజంలో చోటుచేసుకునే సంఘటనలు, ఎదురైన అనుభవాల నుంచే నటించేందుకు ప్రయత్నిస్తుంటా. కానీ, ఈ సినిమాలోని పాత్ర, కథా నేపథ్యం చాలా కొత్తది. కొంత హోమ్‌వర్క్ చేశా. పెద్దగా సవాళ్లు అంటూ ఏం లేవు. నా రోల్‌ను రివీల్ చేయకూడదనే ఉద్దేశంతోనే ట్రైలర్, టీజర్‌లో తక్కువ షాట్స్ పెట్టారు. అప్పన్న (రామ్ చరణ్ పోషించిన పాత్రల్లో ఒకటి), పార్వతిల ప్రేమ, ఇద్దరి మధ్య బంధమే సినిమాకు ప్లస్. మా ఇద్దరి కాంబోలో 'అరుగు మీద' అనే పాట ఉంటుంది. ఇప్పటికే అది రీల్స్‌లో ట్రెండ్ అవుతోంది.

**రామ్ చరణ్‌తో కలిసి నటించడం ఎలా అనిపించింది?**

అంజలి: రామ్ చరణ్ సెట్స్‌కి రాగానే అందరిని పలకరిస్తారు. ఆయనతో కలిసి నటించడం, దిల్ రాజు నిర్మాణంలో, శంకర్ దర్శకత్వంలో నటించడం.. ఇలా ఈ సినిమా నాకెంతో ప్రత్యేకం. శంకర్ డైరెక్షన్‌లో నటించాలన్న డ్రీమ్ ఇప్పటికి నెరవేరింది. ఈ సినిమా వల్ల నా ఆలోచనా ధోరణి మారింది. ఈ సినిమా ప్రయాణంలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నా. తదుపరి ఎంపిక చేసుకునే కథలు, పాత్రల విషయమై జాగ్రత్త పడాల్సి వస్తుంది. పేరుకు తగ్గట్టే ఈ మూవీ నాకు గేమ్ ఛేంజర్ అని చెప్పొచ్చు.


## ఆ ట్రోల్స్ వల్ల డిప్రెషన్‌లోకి వెళ్లా: మీనాక్షి చౌదరి

**కబురు సినిమా జనవరి 6:**
తెలుగు, తమిళ సినిమాల్లో వరుస విజయాలు అందుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్నారు హీరోయిన్ మీనాక్షి చౌదరి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్‌తో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ ఈ పెద్ద పండగకు థియేటర్‌లలో సందడి చేయనున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మీనాక్షి మాట్లాడుతూ 'ది గోట్' రిలీజ్ అయ్యాక తనపై ట్రోల్స్ వచ్చినట్లు వెల్లడించారు. "విజయ్ హీరోగా వచ్చిన 'ది గోట్' విడుదలైన తర్వాత నన్ను చాలా మంది ట్రోల్ చేశారు. అవి చూసి ఎంతో బాధపడ్డా. వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లా. తర్వాత 'లక్కీ భాస్కర్' విడుదలైంది. ఆ చిత్రం గొప్ప విజయాన్ని అందుకుంది. అందులో నా నటనకు ఎన్నో ప్రశంసలు లభించాయి. కథల ఎంపికలో మార్పులు చేయాలని అప్పుడే నిర్ణయించుకున్నా. మంచి సినిమాలపై దృష్టిపెట్టాలని అర్థం చేసుకున్నా" అని చెప్పారు.గతేడాది ఆరు సినిమాలతో సందడి చేసిన మీనాక్షి ప్రస్తుతం 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రచారంలో బిజీగా ఉన్నారు. వెంకటేశ్ - అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఐశ్వర్యా రాజేశ్ మరో హీరోయిన్. ఇటీవల ఈ చిత్రం గురించి మీనాక్షి మాట్లాడుతూ.. కామెడీ జానర్ సినిమాలో నటించడం, యాక్షన్ సీక్వెన్స్‌లను చేయడం ఇదే తొలిసారని చెప్పారు. పోలీస్ రోల్ చేయాలనేది తన డ్రీమ్ అని కెరీర్ తొలినాళ్లలోనే ఆ అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' వినోదాత్మకంగా సాగే కాప్ రోల్ నటించడం కొత్త అనుభూతినిచ్చిందన్నారు. నవీన్ పొలిశెట్టితో కలిసి 'అనగనగ ఒక రాజు' చేస్తున్నట్లు తెలిపారు. మరో రెండు ప్రాజెక్ట్‌లు లైనప్‌లో ఉన్నాయని వాటి వివరాలు త్వరలోనే వెల్లడిస్తానన్నారు.



## ప్రభాస్ 'ది రాజాసాబ్'.. లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే?

**కబురు సినిమా జనవరి 6:**



ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' . భారీ అంచనాల మధ్య నిర్మితమవుతున్న ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో చిత్రవర్గాలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీలో నాలుగు పాటలను ప్రస్తుతం సిద్ధం చేశారట. వైవిధ్యమైన థీమ్స్‌తో వీటిని డిజైన్ చేసినట్లు చెబుతున్నారు. ఇందులో మెలోడీస్‌తో పాటు, మాస్‌తో డ్యాన్స్ వేయించే సాంగ్ కూడా ఉందట."చిత్ర బృందం ఈ పాటలను భారీ హంగులతో తీయనుంది. అదిరిపోయే కొరియోగ్రఫీతో పాటు, అద్భుతమైన లొకేషన్‌లలో వీటిని చిత్రీకరించనున్నారు. ప్రభాస్ కూడా ఇందుకు పూర్తి సమయం కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన వెకేషన్‌లో ఉన్నారు. అది పూర్తయిన వెంటనే మొదట రాజాసాబ్ సెట్‌లోనే అడుగు పెడతారు. ఈ సినిమాకే మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఫిబ్రవరి చివరి నాటికి లేదా, మార్చి మొదటివారానికల్లా ఈ చిత్రాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ తర్వాతే తన తదుపరి ప్రాజెక్ట్‌లపై దృష్టి పెట్టనున్నారు" అని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్'పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్ దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ వేసవి కానుకగా, మే 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ప్రభాస్ కాలికి స్వల్ప గాయమైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. అందుకే జపాన్‌లో 'కల్కి 2898 ఏడీ' విడుదలైనా ప్రచారానికి వెళ్లలేకపోయారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ వీడియోను కూడా పంచుకున్నారు. 'ది రాజాసాబ్'తో పాటు, హను రాఘవపూడి సినిమా, 'సలార్2', 'స్పిరిట్' చిత్రాలు ప్రభాస్ లైనప్‌లో ఉన్నాయి.

## కొత్త సినిమా సన్నాహాలు..

**కబురు సినిమా జనవరి 6:**



**గతేడాది 'దేవర'తో భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు కథానాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడాయన బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి 'వార్ 2' చేస్తున్న సంగతి తెలిసిందే. ఇది ప్రస్తుతం ముగింపు దశకు చేరుకుంది. ఈ నెలలోనే తారక్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. ఈలోగానే ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందనున్న కొత్త సినిమా పట్టాలెక్కనుంది. మైత్రీ మూవీస్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఈ నెల మూడో వారంలో కర్ణాటకలో తొలి షెడ్యూల్ మొదలు కానుందని సమాచారం. ఎన్టీఆర్ వచ్చే నెలలో సెట్స్‌లోకి అడుగు పెట్టనున్నట్లు తెలిసింది. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో తారక్ మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఆయనకు జోడీగా రుక్మిణీ వసంత్ కనిపించే అవకాశముంది. ఈ సినిమా వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.**

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com